


అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చేత

# పరిశుద్ధ స్థలములలో నిలబడుట

ఆయనకు మన ప్రార్థనలు మరియు మనకు ఆయన ప్రేరేపణ కలిపి—మన పరలోకమందున్న తండ్రితో సంభాషణ—జీవితపు కష్టములు మరియు శ్రమలను ఎదిరించుటకు మనకు అవసరము.

నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, ఈ ఉదయము మనము శ్రేష్టమైన సందేశములను విన్నాము, మరియు పాల్గొన్న ప్రతిఒక్కరిని నేను ప్రశంసిస్తున్నాను. ఎల్డర్ రాబర్ట్ డి. హేల్స్ తన అస్వస్థతనుండి మెరుగుపడి మనతో ఉన్నందుకు ప్రత్యేకంగా మేము సంతోషిస్తున్నాము. బాబ్, మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాము.

ఈ ఉదయము నేను మీతో చెప్పాల్సిన దానిని నేను ధ్యానించినప్పుడు, నేను యుక్తమైనవిగా మరియు సమయోచితమైనవిగా భావించిన నిర్దిష్టమైన ఆలోచనలు మరియు భావనలు పంచుకోవాలని ముద్రవేయబడినట్లు నేను భావించాను. నా ప్రసంగములందు నేను నడిపించబడులాగున ప్రార్థిస్తున్నాను.

ఈ భూమిమీద నేనిప్పుడు 84 సంవత్సరాలు జీవించాను. మీకు చిన్న దృష్టికోణమిచ్చుటకు, న్యూయార్క్ నుండి పారిస్‌కు ఒకేవ్యక్తిగల మొదటి నాన్‌స్టాప్ విమానము ఒక ఇంజనుతో, ఒక జత రెక్కల విమానమును చార్లెస్ లిండ్‌బర్గ్ ఎగరవేసిన సంవత్సరములో నేను పుట్టాను. అప్పటి నుండి 84 సంవత్సరాలలో చాలా మార్పు వచ్చింది. మనుష్యుడు చంద్రుని వద్దకు ప్రయాణించి మరియు తిరిగి వచ్చి చాలా కాలమయ్యింది. వాస్తవానికి, ఇదివరకు విజ్ఞానశాస్త్ర కల్పన అయినవి ఇప్పుడు వాస్తవమైనవి. మన కాలముల సాంకేతిక విజ్ఞానమునకు ధన్యవాదములు, మరియు ఆ వాస్తవము, చాలా వేగముగా మారిపోతున్నది దానితో అరుదుగా మనము పరిచయము కలిగియుండగలము—మనము వాటన్నింటిని అదుపులో ఉంచగలిగిన యెడల. నంబర్లు డయలు చేయటానికి గుండ్రని చక్రాలుగల టెలిఫోన్లు మరియు చేతితో ఉపయోగించు టైపు రైటర్లు, గుర్తుంచుకొనువారికి, నేటి సాంకేతిక విజ్ఞానము కేవలము ఆశ్చర్యపడుట కంటె అధికమైనది.

అదిగాక సమాజము యొక్క నైతిక ప్రమాణముల దిక్సూచి వేగముగా మారిపోతున్నాయి. యుక్తమైనవి కాదని మరియు అనైతికమైనవని ఒకప్పుడు భావించబడిన ప్రవర్తనలు ఇప్పుడు ఓర్చుకొనబడుట మాత్రమే కాదు కాని అనేకమందిచేత అంగీకారమైనవిగా భావించబడుచున్నవి.

ఇటీవల నేను వాల్ స్ట్రీట్ జర్నల్‌లో బ్రిటన్ యొక్క ప్రధాన యూదా మత బోధకుడు, జోనతన్ సాక్స్ చేత వ్యాసాన్ని చదివాను. అతడు వ్రాసిన మిగిలిన వాటి మధ్య: "1960లో వాస్తవికంగా ప్రతి పాశ్చాత్య సమాజములో నైతిక ప్రమాణాలలో హఠాత్తైన మార్పు కలిగింది, జనులు తమ ప్రవర్తనను నిర్బంధించు సంప్రదాయ నియమాలు పూర్తిగా విడిచిపెట్టబడినవి. బీటల్స్ గాయక బృందము, మీకు అవసరమైనదంతా, ప్రేమ అని పాడారు. యూదయ మరియు క్రైస్తవ సంప్రదాయ నైతిక ప్రమాణాలు విడిచిపెట్టబడినవి. దాని స్థలములో (సామెత) వచ్చింది: మీకు ప్రయోజనకరమైనది ఏదైనా (చేయుము). పది ఆజ్ఞలు, పది సృజనాత్మక సూచనలుగా తిరిగి వ్రాయబడినవి."

యుదా మత బోధకుడు సాక్స్ విచారమును వ్యక్తపరిచాడు:

"మన ఆరిక వనరులను మనము వృధా చేస్తున్నంత నిర్లక్ష్యంగా మన నైతిక ప్రమాణాల వనరులను మనము విడిచిపెడుతున్నాము. . . .

"(ప్రపంచములో) విస్తారమైన భాగములలో మతము గతము యొక్క విషయమయ్యింది మరియు కొనుము, ఖర్చు చేయుము, ధరించుము, ప్రదర్శించుము అను సంప్రదాయములకు వ్యతిరేక-ధోరణి లేదు, ఏలయనగా మీరు వాటికి అర్హులు గనుక. నీతి పాతదైనది, మనస్సాక్షి బలహీనులైన జనుల కోసమైనది,

మరియు అతి ముఖ్యమైన ఆజ్ఞ ఏమనగా ‘మీరు (పాపము చేస్తూ) పట్టబడవద్దు, అన్నది సందేశము.’”[1]

నా సహోదర సహోదరిలారా, దురదృష్టవశాత్తు—ఇది మన చుట్టూ ఉన్న ప్రపంచములో అధికమును వర్ణిస్తుంది. అటువంటి లోకములో మనము ఎలా బ్రతకియుండగలమని నిర్విరామంగా విచారిస్తున్నారా మరియు ఆశ్చర్యపడుచున్నారా? లేదు. వాస్తవానికి, మన జీవితాలలో యేసు క్రీస్తు యొక్క సువార్త ఉన్నది, మరియు నీతి గతము కాదని, మనల్ని నడిపించటానికి మనకు మనస్సాక్షి ఉన్నదని, మరియు మన క్రియల కొరకు మనము బాధ్యులమని మనకు తెలుసు.

ప్రపంచము మారినప్పటికిని, దేవుని యొక్క శాసనములు స్థిరముగా ఉన్నవి. అవి మారలేదు; అవి మారవు. పది ఆజ్ఞలు ఖచ్చితంగా—ఆజ్ఞలు. అవి సూచనలు కావు. అవి ఇశ్రాయేలు సంతతికి దేవుడు వాటినిచ్చినప్పుడు ఉన్నట్లుగా ప్రతీ ఒకటి నేడు ఆవశ్యకమైనవి. మనము కేవలము వినిన యెడల, దేవుని స్వరము యొక్క ప్రతిధ్వనిని ఇక్కడ, ఇప్పుడు మాట్లాడుచున్నట్లుగా మనము వింటాము.

“నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.

“దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు. . . .

“నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదు. . . .

“విశ్రాంతి దినమును, పరిశుద్ధముగా ఆచరించుట జ్ఞాపకముంచుకొనుము. . . .

“నీ తండ్రిని నీ తల్లిని సన్మానించుము. . . .

“నరహత్య చేయకూడదు.

“వ్యభిచరింపకూడదు.

“దొంగిలకూడదు.

“నీ పొరుగువానిమీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు. . . .

“నీ పొరుగువాని యిల్లు ఆశింపకూడదు.”[2]

మన ప్రవర్తన యొక్క నియమావళి ప్రామాణికమైనది; అది మారనిది. అది పది ఆజ్ఞలలో కనుగొనబడుట మాత్రమే కాదు కాని ఆయన భూమిమీద నడిచినప్పుడు రక్షకునిచేత మనకు ఇవ్వబడిన కొండమీద ప్రసంగములో కూడ ఉన్నది. అది ఆయన బోధనలు అంతటా కనుగొనబడింది. అది ఆధునిక బయల్పాటు యొక్క మాటలలో కనుగొనబడింది.

మన పరలోకమందున్న తండ్రి నిన్న, నేడు, ఎల్లప్పుడు ఏకరీతిగా ఉన్నాడు. దేవుడు “సమస్త నిత్యము నుండి సమస్త నిత్యము వరకు మార్పు లేనివాడని”[3] ప్రవక్త మోర్మన్ మనకు చెప్పుచున్నాడు. ఈ ప్రపంచములో దాదాపు సమస్తము మారిపోతున్నట్లుగా కనబడుచున్నది , మనము ఆధారపడగలది ఏదో ఒకటి, ఆయన స్థిరత్వము, మనము భద్రముగా, సురక్షితంగా పట్టుకొనగల లంగరు, అలా కానిచో మనము దారిచూపబడని నీళ్ళలోనికి కొట్టుకొనిపోబడుదుము.

కొన్నిసార్లు ప్రపంచములో ఉన్నవారు మీకంటె ఎక్కువ సరదా కలిగియున్నట్లుగా మీకనిపించవచ్చు. సంఘ ఆశ్రయములో మనకున్న ప్రవర్తనా నియమావళిచేత నిర్బంధింపబడినట్లుగా మీలో కొందరు భావించవచ్చు. నా సహోదర, సహోదరిలారా, అయినను, మనము రక్షకుని అనుసరించి మరియు ఆజ్ఞలను పాటించినప్పుడు మనకు రాగల ఆత్మకంటె మన జీవితాలకు సంతోషాన్ని లేక మన ఆత్మలకు శాంతిని తేగలది ఏదీ లేదని నేను మీకు ప్రకటించుచున్నాను. లోకము ఎక్కువగా పాల్గొనే విధమైన ప్రోత్సాహకార్యక్రమాలందు ఆత్మ హాజరుకాదు. అపొస్తలుడైన పౌలు ఆ సత్యమును ప్రకటించాడు: “ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు.”[4] ఆవిధంగా ఉండుటకు మనల్ని మనము అనుమతించిన యెడల ప్రకృతి సంబంధియైన మనుష్యుడు అను మాట మనలో ఎవరినైనా సూచించును.

ఆత్మీయ విషయాలనుండి చాలా దూరముగా వెళ్ళిపోయిన సంప్రదాయముగల లోకములో మనము తప్పనిసరిగా జాగ్రత్తగా ఉండాలి. దేవుని రాజ్యములో నిత్య జీవితము: మనము ఎక్కువగా కోరుదానికి లొంగిపోవు ప్రక్రియలో నిరాకరిస్తూ, మన ప్రమాణములకు సమబద్ధముకాని దేనినైనా మనము తిరస్కరించుట ఆవశ్యకమైనది. అప్పుడప్పుడు మనకింకా కష్టాలు కలుగుతాయి, ఏలయనగా మర్త్యత్వములో అవి మన ఉనికిలో తప్పించుకోడానికి వీలుకాని భాగము. అయినప్పటికిని, మనము మన జీవితాలకు పునాదిగా మరియు మన హృదయాలలో రక్షకుని ప్రేమను కలిగియున్న యెడల, వాటితో వ్యవహరించుటకు, వాటినుండి నేర్చుకొనుటకు, మరియు వాటిని జయించుటకు బాగా సిద్ధపడియుంటాము. ప్రవక్త యెషయా ప్రకటించాడు, “నీతి సమాధానము కలుగజేయును; మరియు నీతి వలన నిత్యమును నిమ్మళము నిబ్బరము కలుగును.”[5]

లోకములో ఉన్నాము కాని లోకమునకు చెందనివారముగా ఉండుటకు సాధనముగా, మనము ప్రార్థన ద్వారా మన పరలోక తండ్రితో సంభాషించుట అవసరము. మనము ఆవిధంగా చేయాలని ఆయన కోరుచున్నాడు; ఆయన మన ప్రార్థనలకు జవాబిచ్చును. 3 నీఫై 18లో వ్రాయబడినట్లుగా, రక్షకుడు మనలను హెచ్చరించారు, “మీరు శోధనలోనికి ప్రవేశించకుండునట్లు, మీరు ఎల్లప్పుడు మెలకువగాయుండి ప్రార్థన చేయవలెను; ఏలయనగా మిమ్మల్ని కలిగియుండుటకు సాతాను కోరుచున్నాడు. . . .

“కాబట్టి మీరు ఎల్లప్పుడు, తండ్రికి నా నామమున ప్రార్థన చేయవలెను:

“మరియు మీరు పొందుదురని విశ్వసించుచూ సరియైన దానిని నా నామమందు మీరు తండ్రిని ఏమి అడిగినను, ఇదిగో అది మీకు ఇవ్వబడును.”[6]

నేను 12 సంవత్సరముల వానిగా ఉన్నప్పుడు ప్రార్థన యొక్క శక్తిని గూర్చి నా సాక్ష్యమును నేను పొందాను. కొంత డబ్బును సంపాదించటానికి నేను కష్టపడి పనిచేసాను మరియు ఐదు డాలర్లు వరకు దాచగలిగాను. 12 సంవత్సరముల బాలునికి ప్రత్యేకంగా—ఐదు డాలర్లు ప్రాధాన్యంగా గుర్తించదగిన డబ్బుగా ఉన్నప్పుడు ఇది గొప్ప ఆర్థికమాంద్యమున్న సమయములో జరిగింది. మా నాన్నగారికి మొత్తము ఐదు డాలర్లకు సరిపోవు నాణెములన్నిటిని నేనిచ్చాను, మరియు తిరిగి ఆయన నాకు ఐదు డాలర్ల నోటు ఇచ్చారు. చాలా సంవత్సరముల తరువాత అది ఏమిటో నాకు గుర్తులేకపోయినప్పటికిని, ఆ ఐదు డాలర్లతో ఎదో ప్రత్యేకమైనది కొనటానికి నేను ప్రణాళిక చేసానని నేనెరుగుదును. ఆ డబ్బు నాకు ఎంత ముఖ్యమైనదో నాకు మాత్రమే గుర్తున్నది.

ఆ సమయమందు, మాకు స్వంత వాషింగ్ మెషీన్ లేదు, కనుక మా అమ్మ ప్రతివారము ఉతకాల్సిన మా దుస్తులను చాకలికి పంపేది. రెండు రోజుల తరువాత, “తడి బట్టలు” లోడు అని మేము పిలిచినది మాకు తిరిగి వచ్చేది, అమ్మ మా ఇంటి వెనుక బట్టలు ఆరబెట్టే తాడుపై వాటిని ఆరబెట్టేది.

నా జీన్సు జేబులో నా ఐదు డాలర్ల నోటును ఉంచాను. బహుశా మీరూహించినట్లుగా, నా జీన్సు జేబులో డబ్బులింకా ఉండగానే చాకలికి పంపబడింది. జరిగిన దానిని నేను గ్రహించినప్పుడు, నేను చాలా విచారించాను. ఉతకకముందు చాకలి వద్ద జేబులు వాడుక ప్రకారము తనిఖీ చేయబడతాయని నాకు తెలుసు. నా డబ్బు కనబడి ఆ ప్రక్రియలో తీసివేయబడని యెడల, ఉతికేటప్పుడు, డబ్బు జేబు నుండి బయటపడి, ఆ డబ్బు అతడు ఇవ్వాలనుకున్నా ఎవరికివ్వాలో తెలియని చాకలి పనివానికి సొంతమౌతుందని దాదాపు నిశ్చయంగా నేనెరుగుదును. నా ఐదు డాలర్ల డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు చాలా తక్కువ–నా ప్రియమైన తల్లి నా జేబులో డబ్బును నేను వదిలానని చెప్పినప్పుడు ఆమె ఆ వాస్తవాన్ని నిర్ధారించింది.

ఆ డబ్బును నేను కోరాను; ఆ డబ్బు నాకవసరము; ఆ డబ్బు సంపాదించటానికి నేను చాలా కష్టపడి పనిచేసాను. ఒకేఒకటి మాత్రమే నేను చేయగలనని నేను గ్రహించాను. నా నిరాశలో నేను నా పరలోకమందున్న తండ్రి వైపు తిరిగాను మరియు మా తడి దుస్తులు తిరిగి వచ్చేవరకు ఎదోవిధంగా నా డబ్బు ఆ జేబులో భద్రంగా ఉంచమని ఆయనను వేడుకున్నాను.

రెండు సుదీర్ఘ దినముల తరువాత, మా ఉతికిన దుస్తులను తెచ్చు ట్రక్కు వచ్చే సమయమైందని నాకు తెలిసినప్పుడు, నేను కిటికీ వద్ద కూర్చొని ఎదురుచూస్తున్నాను. ట్రక్కు పైకి ఈడ్చబడి నిలిచినప్పుడు, నా గుండె వేగముగా కొట్టుకోసాగింది. తడి దుస్తులు ఇంటిలోనికి వచ్చిన వెంటనే, నేను నా జీన్సు అందుకొని నా పడకగదిలోనికి పరుగెత్తాను. వణికే చేతులను నా జేబులో పెట్టాను. వెంటనే నాకేది కనబడనప్పుడు, అంతా కోల్పోయానని నేను అనుకున్నాను. అప్పుడు నా వేళ్ళు తడిగా ఉన్న ఐదు డాలర్ల నోటును తాకింది. నా జేబులోనుండి దానిని నేను లాగినప్పుడు, నాకు లోతైన ఉపశమన భావనను అనుభూతిచెందాను. నా పరలోకమందున్న తండ్రికి కృతజ్ఞతగల హృదయపూర్వక ప్రార్థన చేసాను, ఏలయనగా ఆయన నా ప్రార్థనకు జవాబిచ్చారని నేనెరుగుదును.

ఆ చాలాకాలము క్రితము నుండి, నాకు లెక్కలేనన్ని ప్రార్థనలు జవాబివ్వబడినవి. ప్రార్థన ద్వారా నా పరలోకమందున్న తండ్రితో నేను మాట్లాడకుండా ఒక్క రోజు కూడా గడవలేదు. నేను ఆనందించు అనుబంధమది—ఆ అనుబంధము లేకుండా నేను తప్పిపోయేవాడను. మీ పరలోకమందున్న తండ్రితో మీరు అటువంటి అనుబంధము కలిగిలేని యెడల, ఆ లక్ష్యము వైపు పనిచేయమని నేను మిమ్మల్ని పురికొల్పుచున్నాను. మీరు ఆవిధంగా చేసినప్పుడు, ఇక్కడ భూమిమీద మన ప్రయాణమందు మనము ఆత్మీయముగా బ్రతికుండాలనుకున్న యెడల మనలో ప్రతిఒక్కరికి అవసరమైన— మీ జీవితములో ఆయన ప్రేరేపణ మరియు నడిపింపుకు అర్హులవుతారు. మనము కేవలము వాటిని వెదకిన యెడల అటువంటి ప్రేరేపణ మరియు నడిపింపు ఆయన ఉచితంగా ఇస్తారు. అవి గొప్ప నిధులు!

ఆయన ప్రేరేపణద్వారా నా పరలోక తండ్రి నాతో సంభాషించినప్పుడు నేను ఎల్లప్పుడు వినయముగా ఉన్నాను మరియు కృతజ్ఞత కలిగియున్నాను. దానిని గుర్తించుట, దానిని నమ్ముట, మరియు దానిని అనుసరించుట నేను నేర్చుకున్నాను. అనేకసార్లు నేను అటువంటి ప్రేరేపణ యొక్క గ్రహీతగా ఉన్నాను. 1987 ఆగష్టులో ఫ్రాంక్‌ఫర్ట్ జర్మనీ దేవాలయము యొక్క సమర్పణయందు ఒక ఆకస్మికమైన అనుభవము జరిగింది. అధ్యక్షులు ఎజ్రా టాఫ్ట్ బెన్‌సన్ సమర్పణ యొక్క మొదటి లేక రెండు రోజులు మాతో ఉన్నారు కాని ఇంటికి వాపసు వెడలిపోయారు, మరియు మిగిలిన సమావేశాలను నిర్వహించటం నా అవకాశముగా మారింది.

శనివారము ఫ్రాంక్‌ఫర్ట్ దేవాలయ జిల్లాలో వున్న మన డచ్ సభ్యుల కొరకు మాకొక సమావేశము కలిగింది. నెదర్లాండ్స్ నుండి మన శ్రేష్టమైన నాయకులలో ఒకరైన, సహోదరుడు పీటర్ మౌరిక్‌తో నాకు బాగా పరిచయము కలిగింది. సమావేశానికి కాస్త ముందుగా,

సమావేశమందు సహోదరుడు మౌరిక్ తన సహ డచ్ సభ్యులతో మాట్లాడమని అడుగుటకు, వాస్తవానికి అతడు మొదటి ప్రసంగీకుడిగా ఉండాలనే ప్రత్యేక భావన నాకు కలిగింది. ఆ ఉదయము దేవాలయములో నేను అతడిని చూడలేదు కనుక, ఆ సమావేశానికి పీటర్ మౌరిక్ హాజరయ్యాడా అని అడుగుచూ, మా ప్రాంతీయ అధ్యక్షుడు ఎల్డర్ కార్లోస్ ఈ. ఆసేకు ఒక నోటును నేను పంపాను. కేవలము సమావేశమును ప్రారంభించటానికి నిలబడే ముందు, సహోదరుడు మౌరిక్ నిజానికి హాజరుకాలేదని, వేరొకచోట తీరికలేకుండా ఉన్నాడని, మరియు తరువాత రోజు దేవాలయలో సమర్పణ సమావేశాలకు మిలటరీ సభ్యులతో హాజరుకావటానికి ప్రణాళిక చేసాడని, సూచిస్తూ ఎల్డర్ ఆసే నుండి జవాబును నేను పొందాను.

జనులను స్వాగతించుటకు మరియు కార్యక్రమము పరిచయము చేయుటకు వేదికవద్ద నేను నిలబడినప్పుడు, పీటర్ మౌరిక్ మొదటి ప్రసంగీకుడని నేను ప్రకటించాలని మరొకసారి స్పష్టమైన ప్రేరేపణను నేను పొందాను. ఇది నా సహజగుణములన్నింటికి వ్యతిరేకత, ఎందుకనగా సహోదరుడు మౌరిక్ ఖచ్చితంగా దేవాలయములో లేడని ఎల్డర్ ఆసే నుండి ఇప్పుడే నేను విన్నాను. అయినను, ప్రేరేపణను నమ్ముచూ, గాయక బృంద ప్రదర్శనను, ప్రార్థనను ప్రకటించాను, తరువాత మా మొదటి ప్రసంగీకుడు సహోదరుడు పీటర్ మౌరిక్ సూచించాను.

నా కుర్చీలోనికి నేను తిరిగి వెళ్ళినప్పుడు, నేను ఎల్డర్ ఆసేను క్షణకాలము చూసాను; అతని ముఖముపై ఆందోళనను నేను చూసాను. సహోదరుడు మౌరిక్‌ను మొదటి ప్రసంగీకునిగా నేను ప్రకటించినప్పుడు, అతడు తన చెవులను నమ్మలేకపోయానని తరువాత అతడు నాతో చెప్పాడు. అతని నోటు నాకు అందినదని, వాస్తవానికి దానిని నేను చదివానని తనకు తెలుసని అతడన్నాడు, మరియు అతడు దేవాలయములో ఎక్కడా లేడని ఎరిగి, సహోదరుడు మౌరిక్ ప్రసంగీకునిగా ఎందుకు నేను ప్రకటించానో అతడు గ్రహించలేకపోయాడు.

ఇది జరుగుచున్నంతసేపు, పోర్ట్స్మౌత్‌లో ప్రాంతీయ కార్యాలయములందు సమావేశములో సహోదరుడు మౌరిక్ ఉన్నాడు. అతని సమావేశము జరుగుచుండగా, అతడు హఠాత్తుగా అప్పటి ప్రాంతీయ ప్రతినిధిగా ఉన్న ఎల్డర్ థామస్ ఎ. హాకిన్ జూ., వైపు తిరిగా, "దేవాలయమునకు ఎంత వేగంగా నన్ను తీసుకెళ్ళగలరు?" అని అడిగాడు.

తన చిన్న స్పోర్ట్ కారులో చాలా వేగముగా నడుపుతాడని పేరుపొందిన ఎల్డర్ హాకిన్, జవాబిచ్చాడు, "10 నిముషాలలో అక్కడికి నేను మిమ్మల్ని తీసుకెళ్ళగలను! కాని మీరు దేవాలయమునకు ఎందుకు వెళ్ళాలి?"

తాను ఎందుకు దేవాలయమునకు వెళ్ళాలో ఎరగను కాని తాను అక్కడికి వెళ్ళాలని ఎరుగుదునని సహోదరుడు మౌరిక్ అంగీకరించాడు. వెంటనే వారిరువురు దేవాలయమునకు బయలుదేరారు.

అద్భుతమైన గాయకబృందము పాడుచుండగా, ఏ క్షణమైనా పీటర్ మౌరిక్ కనబడతాడేమోనని ఆలోచిస్తూ, నేను చుట్టూ పరిక్షించిచూసాను. నాకు కనబడలేదు. అయినప్పటికిని, ప్రస్ఫుటంగా, నాకు ఏ ఆందోళన కలుగలేదు. అంతా సవ్యంగా ఉంటుందని ఒక మధురమైన, కాదనలేని హామీ కలిగింది.

ప్రారంభ ప్రార్థన ముగిస్తుండగా, ఇంకా అతడు అక్కడ ఎందుకున్నాడో తెలియకుండానే, సహోదరుడు మౌరిక్ దేవాలయపు ముందు తలుపునొద్దకు ప్రవేశించాడు. అతడు త్వరపడి హాలులోనికి వచ్చినప్పుడు, అతడు మోనిటర్‌లో నా రూపము చూసి "ఇప్పుడు మనము సహోదరుడు పీటర్ మౌరిక్ నుండి విందాము," అని నేను ప్రకటించుట విన్నాడు.

ఎల్డర్ ఆసే విస్మయానికి, పీటర్ మౌరిక్ గదిలోనికి నడిచి, వేదిక వద్ద తన స్థానమును తీసుకొన్నాడు.

సమావేశము తరువాత, సహోదరుడు మౌరిక్ నేను అతడు మాట్లాడే అవకాశానికి ముందు జరిగిన దానిని చర్చించాము. ఆ రోజు నాకు మాత్రమేకాదు కాని సహోదరుడు పీటర్ మౌరిక్‌కు కలిగిన ప్రేరేపణను నేను దీర్ఘంగా ఆలోచించాను. అటువంటి ప్రేరేపణను పొంది దానిని నమ్ముట—మరియు అది వచ్చినప్పుడు, దానిని అనుసరించుటకు యోగ్యులుగా ఉండుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఆ అసాధారణమైన అనుభవము తిరుగులేని సాక్ష్యమును నాకిచ్చింది. ఆ ఫ్రాంక్‌ఫర్ట్ జర్మనీ దేవాలయ సమర్పణ సమావేశములో హాజరైన వారు ఆయన సేవకుడైన సహోదరుడు పీటర్ మౌరిక్ యొక్క మనస్సును కరిగించు సాక్ష్యమును వినాలని ప్రభువు ఉద్దేశించారని సందేహము లేకుండా నేనెరుగుదును.

నా ప్రియమైన సహోదర మరియు సహోదరిలారా, ఆయనకు మన ప్రార్థనలు మరియు మనకు ఆయన ప్రేరేపణ కలిపి—మన పరలోకమందున్న తండ్రితో సంభాషణ—జీవితపు కష్టములు మరియు శ్రమలను ఎదిరించుటకు మనకు అవసరము. "ఆయనకు దగ్గరగా రమ్మని ప్రభువు మనల్ని ఆహ్వానిస్తున్నారు, మరియు ఆయన మనకు దగ్గరవుతారు: మనము ఆయనను శ్రద్ధగా వెదకిన యెడల, మనము ఆయనను కనుగొంటాము."[7] మనమిలా చేసినప్పుడు, "పరిశుద్ధమైన స్థలములలో నిలబడుటకు, మరియు కదలకుండా ఉండుటకు" నీతియందు బలముగా మరియు దృఢముగా నిలిచియుండుటకు కోరికను మరియు ధైర్యమును మనకిస్తూ, మన జీవితాలలో ఆయన ఆత్మను మనము అనుభవిస్తాము.[8]

మన చుట్టూ ఉన్న ప్రపంచము మారినప్పుడు, మరియు సమాజపు నైతిక సూత్రములు బలహీనమగుట మనము చూచినప్పుడు, ఆయనయందు నమ్మకముంచు వారికి ప్రభువు యొక్క ప్రశస్తమైన వాగ్దానమును మనము గుర్తుంచుకొందాము: "భయపడకుము; నేను నీ దేవుడనైయున్నాను; దిగులుపడకుము నేను నిన్ను బలపరతును; నీకు సహాయపడువాడను నేనే, నీతియను నా దక్షిణహస్తముతో నిన్ను ఆదుకొందును."[9]

ఎటువంటి వాగ్దానము! అది మన దీవెన అగును గాక, మన ప్రభువును, రక్షకుడైన యేసు క్రీస్తు నామములో నేను చిత్తశుద్ధిగా ప్రార్థిస్తున్నాను, ఆమేన్.

**వివరణలు**

1. Jonathan Sacks, "Reversing the Decay of London Undone," *Wall Street Journal*, Aug. 20, 2011, online.wsj.com; emphasis added. *Note:* Lord Sacks is the chief rabbi of the United Hebrew Congregations of the Commonwealth.
2. నిర్గమకాండము 20:3–4, 7–8, 12–17.
3. మొరోనై 8:18.
4. 1 కొరింథీయులకు 2:14.
5. యెషయా 32:17.
6. 3. నీఫై 18:18–20.
7. సిద్ధాంతము మరియు నిబంధనలు 88:63.
8. సిద్ధాంతము మరియు నిబంధనలు 87:8.
9. యెషయా 41:10.

# మనకాలము కొరకు బోధనలు

నాల్గవ ఆదివారమున మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజముల పాఠములు "మనకాలము కొరకు బోధనలకు" ప్రత్యేకపరచబడినవి. ప్రతీ పాఠమూ ఇటీవలి సర్వసభ్య సమావేశమునందు ఇవ్వబడిన ఒకటి లేక రెండు సందేశములనుండి సిద్ధపరచబడవచ్చును (క్రింది పటమును చూడుము). ఏ సందేశములు ఉపయోగించబడవలెనో స్టేకు మరియు జిల్లా అధ్యక్షులు ఎంపిక చేయవచ్చును, లేక ఈ బాధ్యతను బిషప్పులు లేక శాఖాధ్యక్షులకు అప్పగించవచ్చును. మెల్కీసెదకు యాజకత్వ సహోదరులు మరియు ఉపశమన సమాజపు సహోదరీలు ఆ ఆదివారము ఒకే సందేశములను చదువుట యొక్క విలువను నాయకులు నొక్కి చెప్పవలెను.

నాల్గవ-ఆదివారము పాఠములకు హాజరగువారు ఇటీవలి సర్వసభ్య సమావేశపు ప్రతిని అధ్యయనము చేసి, తరగతికి తీసుకువచ్చుటకు ప్రోత్సహించబడుచున్నారు.

**సందేశములనుండి పాఠము కొరకు సిద్ధపడుటకు సలహాలు**

ప్రసంగము(ల)ను మీరు అధ్యయనము చేసి మరియు బోధించుచుండగా పరిశుద్ధాత్మ మీతో ఉండాలని ప్రార్థించుము. ఈ పాఠము కొరకు ఇతర పుస్తకములు ఉపయోగించి సిద్ధపడుటకు మీరు శోధింపబడవచ్చును, కానీ సర్వసభ్య సమావేశ సందేశములు ఆమోదించబడిన పాఠ్యాంశములు. మీకివ్వబడిన పని సంఘము యొక్క ఇటీవలి సర్వసభ్య సమావేశములలో బోధింపబడినట్టుగా సువార్తను నేర్చుకొని, జీవించుటకు ఇతరులకు సహాయము చేయుటయే.

తరగతి సభ్యుల యొక్క అవసరములను తీర్చు సూత్రములు మరియు సిద్ధాంతములకై వెదుకుచూ ప్రసంగము(ల)ను పునరావలోకనము చేసుకొనుము. ఈ సత్యములను బోధించుటకు సహాయము చేయు కథలు, లేఖన భాగములు, మరియు ప్రసంగము(ల)నుండి వ్యాఖ్యానముల కొరకై వెదుకుము.


సూత్రములను మరియు సిద్ధాంతములను ఎలా బోధించాలో ఒక ప్రణాళిక తయారుచేయుము. మీ ప్రణాళిక తరగతి సభ్యులకు సహాయము చేయు ప్రశ్నలను కలిగియుండవలెను:

- ప్రసంగము(ల)లో సూత్రములు మరియు సిద్ధాంతములకై వెదకుము.
- వాటి అర్థమును గూర్చి ఆలోచించుము.
- వారు అర్థము చేసుకొనిన వాటిని, అనుభవములను, ఆలోచనలను మరియు సాక్ష్యములను పంచుము.
- ఈ సూత్రములను, సిద్ధాంతములను వారి జీవితములలో అన్వయించుము.

| **నెలల పాఠములు బోధింపబడినవి** | **నాల్గవ-ఆదివారపు పాఠ్యాంశములు** |
|---|---|
| నవంబరు 2010–ఏప్రిల్ 2012 | *లియహోనా** నవంబరు 2011 నందు ముద్రించబడిన ప్రసంగములు |
| మే 2012–అక్టోబరు 2012 | *లియహోనా** మే 2012 నందు ముద్రించబడిన ప్రసంగశములు |

** ఈ ప్రసంగములు conference.lds.org. నందు చాలా భాషలలో అందుబాటులోనున్నవి.*

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10.
Translation of *First Presidency Message, November 2011*. Telugu. 09771 421.



**అధ్యక్షులు డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములో రెండవ సలహాదారులు

# మీరు ఆయనకు ముఖ్యము

ఆత్మ యొక్క విలువను కొలవటానికి లోకము కంటె చాలా భిన్నమైన కొలబద్దను ప్రభువు ఉపయోగిస్తారు.

ప్రపంచము ఎప్పటికి ఎరిగిన గొప్ప ప్రవక్తలలో ఒకరైన, మోషే, ఫరో కుమార్తె చేత పెంచబడ్డాడు మరియు తన జీవితములో మొదటి 40 సంవత్సరాలు ఐగుప్తులోని రాజ మందిరాలలో గడిపాడు. ఆ ప్రాచీన రాజ్యము యొక్క మహిమ మరియు వైభవాన్ని అతడు ప్రత్యక్షంగా ఎరుగును.

సంవత్సరముల తరువాత, బలమైన ఐగుప్తు యొక్క వైభవము మరియు ఘనత నుండి దూరముగా తీసివేయబడి, దూరాన ఉన్న కొండపైన, మోషే దేవుని సమక్షములో నిలబడ్డాడు మరియు తన స్నేహితునితో ఒక మనుష్యుడు మాట్లాడినట్లుగా ఆయనతో ముఖాముఖిగా మాట్లాడాడు.[1] ఆ దర్శనము యొక్క క్రమములో, తన కార్యము మరియు మహిమను గూర్చి క్షణకాలము చూపిస్తూ, దేవుడు తన హస్తముల పనితనమును చూపించాడు. దర్శనము ముగిసినప్పుడు, మోషే అనేక గంటలసేపు నేలపై పడిపోయాడు. చివరకు అతడు తన బలమును తిరిగి పొందినప్పుడు, ఫరో కోర్టులో తన సంవత్సరములన్నిటిలో తనకు ఇదివరకన్నెడూ జరగని దానిని అతడు గ్రహించాడు.

"మనుష్యుడు శూన్యమని, నేనెరుగుదును,"[2] అతడన్నాడు.

## మనము ఊహించిన దానికంటె స్వల్పమైనవారము

మోషే ఎరిగిన దానిలో—కనీసము చిన్న భాగము—విశ్వము గురించి మనము ఎక్కువగా నేర్చుకునే కొలది, ఎక్కువగా గ్రహిస్తాము. విశ్వము చాలా విశాలమైనది, మర్మమైనది, మరియు మహిమకరమైనది, కనుక అది మానవ మెదడుకు గ్రహింపశక్యము కానిది. "లెక్కలేనన్ని లోకములను నేను సృష్టించాను," అని దేవుడు మోషేతో అన్నాడు.[3] రాత్రి ఆకాశము యొక్క అద్భుతములు ఆ సత్యమును గూర్చి అందమైన సాక్ష్యమునిచ్చును.

రాత్రి యొక్క చీకటిలో సముద్రాలు మరియు ఖండాలను దాటి ఎగురుచూ, విమానపు కాక్‌పిట్ నుండి మిలియన్ల నక్షిత్రాల అంతములేని మహిమను బయటకు చూచినప్పుడు, అటువంటి ఊపిరి తిరగని ఆశ్చర్యముతో నన్ను నింపే విషయాలు కొన్ని ఉన్నాయి.

గణిత శాస్త్రజ్ఞులు విశ్వములోని నక్షిత్రాల సంఖ్యను లెక్కించటానికి ప్రయత్నించారు. మన టెలిస్కోపుల శ్రేణులోని నక్షిత్రాల సంఖ్య ప్రపంచములోని సముద్రపు ఒడ్డులు మరియు ఎడారులలోని ఇసుక రేణువులన్నిటికంటె 10 రెట్లు ఎక్కువని ఒక శాస్త్రవేత్తల గుంపు లెక్కించింది.[4]

ఈ ముగింపు ప్రాచీన ప్రవక్త హనోకు యొక్క ప్రవక్తకు వింతైన పోలికను కలిగియున్నది: "భూమి మీద రేణువుల సంఖ్యను, అవును, ఇటువంటి మిలియన్ల భూములను మనుష్యుడు లెక్కించుట సాధ్యమైన యెడల, మీ సృష్టి యొక్క సంఖ్యకు ఆరంభముండదు."[5]

దేవుని సృష్టి యొక్క విస్తారతను ఇచ్చి, గొప్ప రాజైన బెంజిమెన్ తన జనులకు ఇలా సలహా ఇచ్చుట వింత కాదు, "దేవుని గొప్పతనమును మరియు మీ స్వంత శూన్యతను ఎల్లప్పుడు జ్ఞాపకమందు ఉంచుకొనవలెను."[6]

## మనము ఊహించిన దానికంటె గొప్పవారము

అయితే మనుష్యుడు శూన్యమైనప్పటికిని, "దేవుని దృష్టిలో ఆత్మల విలువ గొప్పది,"[7] అని ఆలోచించుట అద్భుతము మరియు ఆశ్చర్యముతో నన్ను నింపును.

విశ్వము యొక్క విస్తారతను మనము చూచి, "సృష్టి యొక్క మహిమతో పోల్చుటలో మనిషి ఏమిటి?" అని చెప్పవచ్చును. ఆయన విశ్వము సృష్టించటానికి మనమే కారణమని దేవుడు తానే అన్నారు! ఆయన కార్యము మరియు మహిమ—మానవాళిని రక్షించుట

మరియు ఉన్నతస్థితినిచ్చుట—ఈ అద్భుతమైన విశ్వము యొక్క ఉద్దేశము.[8] మరొక మాటలలో, నిత్యత్వము యొక్క మిక్కిలి విశాలత, అంతములేని స్థలము మరియు కాలము యొక్క మహిమలు మరియు మర్మములు మీరు, నేను వంటి సాధారణ మర్త్యుల ప్రయోజనము కొరకు నిర్మించబడ్డాయి. ఆయన కుమారులు మరియు కుమార్తెలుగా మన సాధ్యతను మనము చేరునట్లు మన పరలోక తండ్రి విశ్వమును సృష్టించారు.

ఇది మానవుని యొక్క విరుద్ధమైన అభిప్రాయము: దేవునితో పోలిస్తే, మానవుడు శూన్యుడు; అయినప్పటికిని దేవునికి మనము సమస్తమైయున్నాము. అంతములేని సృష్టి యొక్క నేపథ్యమునకు వ్యతిరేకంగా మనము శూన్యముగా కనబడినప్పటికిని, మన ఛాతీలో నిత్య అగ్ని యొక్క కణము మండుటను మనము కలిగియున్నాము. మనము ఉన్నత స్థితి యొక్క గ్రహింపశక్యముకాని వాగ్దానమును కలిగియున్నాము—మన పట్టులో—అంతములేని లోకములున్నాయి. మరియు దానిని సమీపించుటకు మనకు సహాయపడుట దేవుని యొక్క గొప్ప కోరిక.

## గర్వము యొక్క మూఢత్వము

దేవుని పిల్లలను దారితప్పునట్లు నడిపించుటలో గొప్ప మోసగాని అత్యంత ప్రభావవంతమైన సాధానాలలో ఒకటి మానవుని విరుద్ధమైన అభిప్రాయము యొక్క తీవ్రతలకు విజ్ఞప్తి చేయటమని అతడు ఎరుగును. కొందరికి, అతడు వారిని ఉప్పొంగింపచేస్తూ మరియు వారి స్వంత స్వీయ ప్రాముఖ్యత మరియు అసాధ్యమైన శక్తిని గూర్చిన భ్రమను నమ్మటానికి వారిని ప్రోత్సహిస్తూ, వారి గర్వపూర్వకమైన ధోరణులను విజ్ఞప్తి చేయును. వారు సామాన్యులను అధిగమించియున్నారని మరియు సామర్ధ్యము, జన్మహక్కు, లేక సామాజిక హోదా వలన, వారు తమ చుట్టూ ఉన్నవారందరి యొక్క సాధారణ కొలత నుండి ప్రత్యేకించబడ్డారని అతడు వారికి చెప్పును. వారు వేరొకరి నియమాలకు లోబడనవసరము లేదని మరియు వేరొకరి సమస్యలను పట్టించుకోరాదను ముగింపుకు అతడు వారిని నడిపించును.

అబ్రహాము లింకన్ ఈ కవితను ప్రేమించాడని చెప్పబడ్డాడు:

*ఓహ్ మర్త్య ఆత్మ ఎందుకు గర్వముగా*
*ఉండాలి?*
*వేగముగా ఎగురు ఉల్క, వేగముగా*
*ఎగురు మేఘము వలె,*
*తళుక్కుమను మెరుపు, కెరటము*
*యొక్క విరామము వలె,*
*మనిషి జీవితము నుండి తన విశ్రాంతికి*
*సమాధిలోనికి దాటిపోవును.*[9]

నిత్యత్వముతో పోలిస్తే, ఈ మర్త్య గోళములో మన ఉనికి స్థలము మరియు కాలములో "స్వల్ప క్షణము" మాత్రమే అని యేసు క్రీస్తు యొక్క శిష్యులు గ్రహిస్తారు.[10] ఒక వ్యక్తి యొక్క నిజమైన విలువ లోకము ఉన్నతముగా ఎంచుదానితో స్వల్ప సంబంధము కలిగియుంటుందని వారికి తెలుసు. మీరు మొత్తము ప్రపంచములో సేకరించిన డబ్బు గుట్టగా వేయగలరని, మరియు అది పరలోకపు ఆర్ధిక వ్యవస్థలో రొట్టెలను కొనలేదని వారికి తెలుసు.

"దేవుని రాజ్యమును స్వతంత్రించుకొను"[11] వారు "విధేయుడు, సాత్వీకుడు, వినయము, సహనము కలిగి ప్రేమతో నిండి ఒక పిల్లవానివలె"[12] అయిన వారు. "తన్ను తాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడుననియు తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును."[13] అటువంటి శిష్యులు "మీ తోటి ప్రాణుల యొక్క సేవలో, మీరున్న యెడల, మీరు మీ దేవుని యొక్క సేవలో మాత్రమే ఉన్నారని"[14] కూడ గ్రహిస్తారు.

## మనము మరచిపోబడలేదు

సాతాను మోసగించు మరొక విధానము నిరాశ ద్వారా. మనము ఎక్కువ విలువ కలిగియున్నామని అనుమానించుట ప్రారంభించే వరకు మన స్వంత అప్రయోజకత్వము పై మన దృష్టిని కేంద్రీకరించుటకు అతడు ప్రయత్నిస్తాడు. మనము ఎవరైనా గుర్తించటానికి చాలా చిన్నవారమని, ప్రత్యేకంగా దేవుని చేత—మనము మరచిపోబడ్డామని, అతడు మనకు చెప్పును.

అప్రయోజకులు, మరచిపోబడ్డారు, లేక ఒంటరివారని భావించువారికి కొంతవరకు సహాయపడగల వ్యక్తిగత అనుభవాన్ని నేను మీతో పంచుకుంటాను.

అనేక సంవత్సరాల క్రితం సంయుక్త రాష్ట్రాల ఎయిర్ ఫోర్స్‌లో పైలట్ శిక్షణకు నేను హాజరయ్యాను. నేను నా యింటికి చాలా దూరముగా ఉన్నాను, చెకోస్లోవేకియాలో పుట్టి, తూర్పు జర్మనీలో పెరిగిన, పశ్చిమ జర్మన్ యువ సైనికుడను; మరియు అతికష్టముగా మాత్రమే ఆంగ్లము మాట్లాడగలిగాను. టెక్సాస్‌లో మా శిక్షణకు నా ప్రయాణము నాకు స్పష్టముగా గుర్తున్నది. విమానములో మందపాటి దక్షిణ యాసతో, మాట్లాడే ప్రయాణికుని ప్రక్క నేను కూర్చోన్నాను. అతడు చెప్పినది నేను అరుదుగా అర్ధము చేసుకున్నాను. వాస్తవానికి నేను తప్పు భాష నేర్పబడ్డానా అని ఆశ్చర్యపడ్డాను. స్థానిక ఆంగ్ల భాష మాట్లాడే విద్యార్థులకు వ్యతిరేకంగా పైలట్ శిక్షణలో ఆశించే ఉన్నత స్థానము కొరకు నేను పోటీపడాలనే ఆలోచన చేత నేను భయభ్రాంతుడయ్యాను.

టెక్సాస్, బిగ్ స్ప్రింగ్‌లో చిన్న నగరములోని ఎయిర్ బేస్ వద్దకు నేను చేరినప్పుడు, కడవరి దిన పరిశుద్ధ బ్రాంచి కోసము వెదికాను మరియు కనుగొన్నాను, అది కొంతమంది అద్భుతమైన సభ్యులను కలిగియున్నది, వారు ఎయిర్ బేస్‌పై అద్దె గదులలో సమావేశమగుచున్నారు. సంఘము కొరకు శాశ్వతమైన స్థలముగా సహాయపడు చిన్న సమావేశ గృహమును నిర్మించే ప్రక్రియలో సభ్యులున్నారు. ఆ రోజులలో సభ్యులు క్రొత్త భవనాలకు ఎక్కువ పనిని అందించేవారు.

రోజు తరువాత రోజు నేను నా పైలట్ శిక్షణకు హాజరయ్యాను మరియు నాకు సాధ్యమైనంత కష్టపడి చదివాను మరియు తరువాత నా మిగిలిన సమయాన్ని క్రొత్త సమావేశ గృహానికి పనిచేయటానికి గడిపాను. అక్కడ నేను రెండు ద్వారా నాలుగు అనేది నృత్య అడుగు కాదు కాని చెక్క ముక్క అని నేర్చుకున్నాను. ఒక మేకును కొట్టినప్పుడు నా బొటనువేలు

తప్పించుకొను ముఖ్యమైన మనుగడ నైపుణ్యమును కూడ నేను నేర్చుకున్నాను.

సమావేశ గృహముపై పనిచేయటానికి నేను చాలా ఎక్కువ సమయాన్ని గడిపాను, కనుక మా విమాన బోధకులలో ఒకరిగా కూడ ఉన్న—బ్రాంచి అధ్యక్షుడు—నేను చదవటానికి ఎక్కువ సమయాన్ని గడపాలేమోననే ఆలోచన వ్యక్తపరిచారు.

నా స్నేహితులు మరియు సహ విద్యార్ధి పైలట్లు ఖాళీ సమయ ప్రోత్సాహకార్యక్రమాలలో తమను తాము నిమగ్నము చేసుకున్నారు. ఆ ప్రోత్సాహకార్యక్రమాలలో కొన్ని నేటి యౌవనుల బలము కొరకు కరపత్రముతో సంకరణము కావని చెప్పుట క్షేమమని నేను అనుకొనుచున్నాను నా వంతుగా, నేను క్రొత్తగా సంపాదించిన వఢ్రంగి నైపుణ్యాలను సాధన చేస్తూ, మరియు ఎల్డర్ల కోరము, ఆదివారపు బడిలో బోధించే నా పిలుపులను నేను నెరవేర్చినప్పుడు నా ఆంగ్లమును మెరుగుపరుచుకొంటూ, ఈ చిన్న పశ్చిమ టెక్సాస్ బ్రాంచిలో చురుకైన భాగముగా ఉండుటను ఆనందించాను.

ఆ సమయములో, బిగ్ స్ప్రింగ్, దాని పేరు అలా ఉన్నప్పటికిని, చిన్నది, అప్రయోజనకరమైన, మరియు తెలియని ప్రదేశము. మరియు తరచుగా నా గురించి నేను అదేవిధంగా భావించాను—అప్రయోజనకరమైన, తెలియని, మరియు పూర్తిగా ఒంటరి వాడను. అయినప్పటికిని, నేను ఒకసారి కూడ ప్రభువు నన్ను మరచిపోయారని లేక అక్కడ ఆయన నన్ను కనుగొనగలరా అని ఆశర్యపడలేదు. నేను ఎక్కడ ఉన్నాను, నా పైలట్ శిక్షణ తరగతిలో ఇతరులతో ఏ స్థానములో ఉన్నాను, లేక సంఘములో నా పిలుపు ఏదీ అన్నది పరలోక తండ్రికి ముఖ్యమైనది కాదని నాకు తెలుసు. ఆయనకు ముఖ్యమైనదేమనగా నాకు సాధ్యమైనంత ఉత్తమంగా చేస్తున్నాను, నా హృదయము ఆయన వైపు వాలినది, మరియు నా చుట్టూ ఉన్నవారికి సహాయపడుటకు నేను సమ్మతించుచున్నాను. నేను సరియైన దానిని చేసిన యెడల—నాకు సాధ్యమైనంత ఉత్తమంగా నేను చేసిన యెడల—అంతా సవ్యముగా ఉండును.

మరియు అంతా సవ్యముగా ఉండును.[15]

## కడపటివారు మొదటివారగుదురు

మనము చలువరాయి గదులు లేక పశువులశాలలో పనిచేస్తూ మన రోజులను గడిపినప్పటికిని ప్రభువు పట్టించుకోరు. మన పరిస్థితులు ఎంత సాధారణమైనవైనప్పటికిని, మనము ఎక్కడ ఉన్నామో ఆయన ఎరుగును. ఆయనకు తమ హృదయాలను వంచే వారిని—ఆయన తన స్వంత విధానములో మరియు ఆయన పరిశుద్ధ ఉద్దేశముల కొరకు—ఆయన ఉపయోగించును.

ఎప్పటికీ జీవించిన కొన్ని గొప్ప ఆత్మలు చరిత్ర వృత్తాంతాలలో ఎన్నడూ కనబడరని దేవుడు ఎరుగును. వారు దీవించబడినవారు, రక్షకుని మాదిరిని అనుకరించు వినయముగల ఆత్మలు మరియు వారి జీవితాలను మేలు చేయటానికి గడిపారు.[16]

అటువంటి దంపతులు ఒకరు, నా స్నేహితుని తల్లిదండ్రులు ఈ సూత్రమును నాకు మాదిరిగా చూపారు. భర్త యూటాలోని స్టీలు మిల్లులో పనిచేసేవారు. మధ్యాహ్న భోజన సమయములో అతడు తన లేఖనాలను లేక సంఘ మాసపత్రికను తీసి చదువుతారు. మిగిలిన పనివాళ్ళు దీనిని చూసినప్పుడు, వారు అతడిని ఎగతాళి చేసారు మరియు అతని నమ్మకాలను సవాలు చేసారు. వారు చేసినప్పుడు, అతడు వారితో దయగా, విశ్వాసంగా మాట్లాడేవారు. వారి అగౌరవము అతడిని కోపముగా లేక ముఖము ఎర్రగా చేసుకోవటానికి అతడు అనుమతించలేదు.

సంవత్సరాల తరువాత ఎక్కువగా ఎగతాళి చేసేవారిలో ఒకరు చాలా అస్వస్థుడయ్యాడు. అతడు చనిపోకముందు తన అంత్యక్రియల వద్ద ఈ వినయముగల వ్యక్తిని మాట్లాడమని అతడు ప్రాధేయపడ్డాడు—దానిని అతడు చేసాడు.

సంఘము యొక్క ఈ విశ్వాసుడైన సభ్యుడు సామాజిక హోదా లేక ఐశ్వర్యము ఎక్కువగా లేదు, కాని అతని ప్రభావము అతడిని ఎరిగిన వారందరికి లోతుగా విస్తరించబడింది. మంచులో ఒంటరిగా చిక్కుపడిన మరొక పనివానికి సహాయపడుటకు ఆగినప్పుడు పారిశ్రామిక ప్రమాదములో అతడు చనిపోయాడు.

ఒక సంవత్సరములోపు అతని విధవరాలు మెదడు శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చింది, అది ఆమెను నడవనియ్యకుండా చేసింది. ఆమె వినగలదు కనుక ఆమెతో సమయము గడపటానికి రావటానికి జనులు ఇష్టపడతారు. ఆమె గుర్తుంచుకొంటుంది. ఆమె శ్రద్ధ తీసుకొంటుంది. వ్రాయలేక, ఆమె తన పిల్లల మరియు మనుమల టెలిఫోను నెంబర్లు కంఠస్థము చేస్తుంది. ఆమె పుట్టిన రోజులు మరియు వార్షికోత్సవాలను గుర్తుంచుకొంటుంది.

ఆమెను దర్శించేవారు జీవితము గురించి మరియు తమకై తాము బాగా భావిస్తారు. వారు ఆమె ప్రేమను అనుభూతిచెందేవారు. ఆమె శ్రద్ధ తీసుకొంటుందని వారికి తెలుసు. ఆమె ఎన్నడూ ఫిర్యాదు చెయ్యదు కాని తన రోజులు ఇతరులను దీవించటానికి గడుపుతుంది. యేసు క్రీస్తు యొక్క ప్రేమ మరియు జీవితమును నిజముగా మాదిరిగా చూపిన కొందరు జనులలో ఈ స్త్రీ ఒకరని ఆమె స్నేహితులలో ఒకరు అన్నారు.

ఈ లోకములో తాము అంత ముఖ్యమైనవారము కామని చెప్పటలో మొదటగా ఈ దంపతులుండవచ్చు. కాని ఆత్మ యొక్క విలువను కొలవటానికి ప్రపంచము కంటె చాలా భిన్నమైన కొలమానమును ప్రభువు ఉపయోగిస్తారు. ఆయన ఈ విశ్వాసులైన దంపతులను ఎరుగును; ఆయన వారిని ప్రేమిస్తున్నారు. వారి క్రియలు ఆయనయందు వారి బలమైన విశ్వాసమునకు సజీవమైన సాక్ష్యముగా ఉన్నాయి.

## మీరు ఆయనకు ముఖ్యము

నా ప్రియమైన సహోదర సహోదరిలారా, విశ్వము యొక్క గొప్పతనముతో పోలిస్తే మనిషి శూన్యమన్నది సత్యము కావచ్చు. కొన్నిసార్లు మనము అప్రయోజకులము, అగోచరము, ఒంటరిగా, లేక మరచిపోబడినట్లు కూడ భావించవచ్చు. అయినను, గుర్తుంచుకొనుము—మీరు

ఆయనకు ముఖ్యము! మీరు ఆయనకు ముఖ్యమా అని ఎప్పుడైనా సందేహించిన యెడల, ఈ నాలుగు దైవిక సూత్రములను పరిశీలించుము:

మొదటిది, దేవుడు వినయముగల వారిని మరియు సాత్వీకులను ప్రేమించుచున్నారు, ఏలయనగా, వారు "పరలోక రాజ్యములో గొప్పవారు."[17]

రెండవది, ప్రభువు "(తన) సంపూర్ణ సువార్తను బలహీనులు మరియు సామాన్యుల చేత లోకము యొక్క అంతముల వరకు ప్రకటింపచేయుటకు,"[18] అప్పగించును. "లోకము యొక్క బలహీనులు బయటకు వచ్చి శక్తిమంతులు మరియు బలమైనవారిని భంగపరచుటకు"[19] మరియు "జ్ఞానులను" సిగ్గుపరచుటకు[20] ఆయన ఎన్నుకున్నారు.

మూడవది, మనమెక్కడ నివసించినప్పటికిని, మీ పరిస్థితుల ఎంత సామాన్యమైనవి, మీ ఉద్యోగము ఎంత అల్పమైనది, మీ సామర్ధ్యములు పరిమితమైనవి, మీ రూపము ఎంత సాధారణమైనది, లేక సంఘములో మీ పిలుపు ఎంత చిన్నదైనను, ముఖ్యముకాదు, మీరు పరలోక తండ్రికి అదృశ్యముకాదు. ఆయన మిమ్మల్ని ప్రేమిస్తున్నారు. ఆయన మీ వినయముగల హృదయాన్ని, మీ ప్రేమ మరియు దయగల చర్యలను ఎరుగును. కలిసి, అవి మీ భక్తి మరియు విశ్వాసమును గూర్చి శాశ్వతమైన సాక్ష్యమును రూపించును.

నాలగవది మరియు చివరిగా, ఇప్పుడు మీరు చూసేది మరియు అనుభవించేది శాశ్వతము కాదని దయచేసి గ్రహించండి. మీరు ఒంటరితనము, విచారము, బాధ, లేక నిరాశను శాశ్వతంగా భావించరు. తమ హృదయాలను ఆయనకు వంచు వారిని ఆయన మరచిపోరు లేక విడిచిపెట్టరను దేవుని యొక్క విశ్వాసమైన వాగ్దానమును మనము కలిగియున్నాము.[21] ఆ వాగ్దానమందు నిరీక్షణ మరియు విశ్వాసమును కలిగియుండుము. మీ పరలోక తండ్రిని ప్రేమించుట నేర్చుకొనుము మరియు మాట, క్రియయందు ఆయన శిష్యులగుము.

మీరు పట్టుకొని, ఆయనయందు నమ్మకముంచి, మరియు ఆజ్ఞలు పాటించుటలో విశ్వాసముగా నిలిచియుండిన యెడల, ఒకరోజు మీకైమీరు అపొస్తలుడైన పౌలుకు బయల్పరచబడిన వాగ్దానములను అనుభూతిచెందుతారు: "దేవుడు తన్ను ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు."[22]

సహోదర సహోదరిలారా, విశ్వములో అత్యంత శక్తిమంతుడైన వ్యక్తి మీ ఆత్మల యొక్క తండ్రి. ఆయన మిమ్మల్ని ఎరుగును. ఆయన మిమ్మల్ని పరిపూర్ణమైన ప్రేమతో ప్రేమిస్తున్నాడు.

చిన్న గ్రహముపై క్లుప్త కాలము జీవించు మర్త్య ప్రాణిగా మాత్రమే దేవుడు మిమ్మల్ని చూచుట లేదు—ఆయన మిమ్మల్ని తన బిడ్డవలె చూచుచున్నాడు. మీరు సమర్ధులు మరియు మీరు కావాలని రూపించిన వ్యక్తిగా ఆయన మిమ్మల్ని చూచుచున్నారు. మీరు ఆయనకు ముఖ్యమని మీరు తెలుసుకోవాలని ఆయన కోరుచున్నారు.

మన నిజమైన నిత్య విలువ మరియు సాధ్యతను మనము గ్రహించునట్లు మనము ఎప్పటికి విశ్వసించి, నమ్మి, మరియు మన జీవితాలను సంకరించెదము గాక. మన పరలోక తండ్రి మన కొరకు దాచియుంచిన ప్రశస్తమైన దీవెనలకు మనము యోగ్యతగా ఉండెదముగాక, దీనిని నేను ఆయన కుమారుడైన యేసు క్రీస్తు నామములో ప్రార్థిస్తున్నాను, ఆమేన్.

వివరణలు

1. మోషే 1:2 చూడుము.
2. మోషే 1:10.
3. మోషే 1:33.
4. See Andrew Craig, "Astronomers Count the Stars," BBC News, July 22, 2003, http://news.bbc.co.uk/2/hi/science/nature/3085885.stm.
5. మోషే 7:30.
6. మోషైయ 4:11.
7. సిద్ధాంతము మరియు నిబంధనలు 18:10.
8. మోషే 1:38–39 చూడుము.
9. William Knox, "Mortality," in James Dalton Morrison, ed., *Masterpieces of Religious Verse* (1948), 397.
10. సిద్ధాంతము మరియు నిబంధనలు 121:7.
11. 3 నీఫై 11:38.
12. మోషైయ 3:19.
13. లూకా 18:14; 9–13 వచనములు కూడ చూడుము.
14. మోషైయ 2:17.
15. డిటర్ ఎఫ్. ఉక్‌డార్ఫ్ తన తరగతిలో ప్రథమ శ్రేణిలో పాసయ్యారు.
16. అపొస్తలుల కార్యములు 10:38 చూడుము.
17. మత్తయి 18:4; 1–3 వచనములు కూడ చూడుము.
18. సిద్ధాంతము మరియు నిబంధనలు 1:23.
19. సిద్ధాంతము మరియు నిబంధనలు 1:19.
20. 1 కొరింథీయులకు 1:27.
21. హెబ్రీయులకు 13:5 చూడుము.
22. 1 కొరింథీయులకు 2:9.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశంలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10.
Translation of *Visiting Teaching Message, November 2011*. Telugu. 09771 421.